RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం


వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 39 పేజీలు: 04 గురువారం 24 జులై 2025

## దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వండి






మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి కీలక ప్రతిపాదన చేశారు.ఇవాళ ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత హర్యానా గవర్నర్, తెలంగాణకు చెందిన బండారు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇవ్వాలని కేంద్రానికి సూచించారు. ఆయనకు ఆ పదవి కట్టబడితే బీసీలందికీ న్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. తెలుగు వారికి సరైన గౌరవం దక్కుతుందని తెలిపారు.తాను ఇండియా కూటమి తరపున మాట్లాడటం లేదని.. తెలంగాణ ప్రజల తరపున తన అభిప్రాయాన్ని చెప్పానని అన్నారు. బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తే.. తాను ఇండియా కూటమితో మాట్లాడుతా సీఎం రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు.



## మహిళల ఖాతాల్లో నెలకు రూ.2,500?

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పిస్తున్న విషయం తెలిసిందే. మహాలక్ష్మీ పథకంలో భాగంగా 18 సంవత్సరాలు దాటిన యువతులు, మహిళలకు నెలకు రూ.2500 అందించేందుకు సర్కార్ సిద్ధమవుతోంది.ఈనెల 25వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అన్ని విభాగాల నుంచి కేబినెట్ సమావేశంలో నివేదికలు పంపించాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు. అలాగే బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ముసాయిదా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటంతో దానిపై కూడా ఈ కేబినెట్ భేటీలో చర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్



మన సాక్షి గొంతుక డెస్క్ ఎంపీ అరవింద్ ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు ఎంపీ అరవింద్.అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వైరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం





మన సాక్షి గొంతుక డెస్క్ భారత ఉపరాష్ట్రపతి ఎన్నికకు ప్రక్రియ ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.బుధవారం జులై23) ఓ ప్రకటన విడుదల చేసింది. కేంద్ర హోంశాఖ నిన్న(మంగళవారం జులై22) గెజిట్ నోటిఫికేషన్ ద్వారా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు ప్రకటించిన విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు గుర్తుచేశారు.

## ఐఏఎస్ లకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2023 బ్యాచ్ ఐఏఎస్ అధికారులకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఆరుగురు ఐఏఎస్ అధికారులకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇచ్చారు.




## 'మహాలక్ష్మి'తో లాభాల్లోకి ఆర్టీసీ

మన సాక్షి గొంతుక డెస్క్ ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని, మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను రూ. 6680 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించింది. ఈసందర్భంగా ప్రసంగిస్తూ భవిషత్ లో కూడా చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని, వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిందన్నారు.

## 3 రోజులు అతి భారీ వర్షాలు!

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అత్యంత కీలక హెచ్చరిక జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో 20 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు అయ్యే అవకాశముందని అంచనా వేసింది.ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అధికారులకు అప్రమత్తం చేయగా.. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యుత్, రవాణా, డ్రైనేజ్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక అధికారులకు కలెక్టర్స్ సూచించారు.





## సొంత వాళ్ల ఫోన్ల ట్యాపింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ గత ప్రభుత్వంలో సొంత ఫ్యామిలీ ఫోన్లను కూడా ట్యాపింగ్ చేయించుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా వినాల్సినంత ఖర్మ ఏం పట్టిందని ప్రశ్నించారు. దాని కన్నా ఆత్మహత్య చేసుకోవడం మేలు అని అన్నారు. బుధవారం ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో మీడియా సమావేశం తర్వాత పాత్రికేయులతో కొద్దిసేపు సీఎం ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ సాగుతోంది. విచారణకు నన్ను పిలవలేదు కాబట్టి.. ఫోన్ ట్యాపింగ్ లిస్టులో నా నంబర్ లేదని అనుకుంటున్నా. ఒకవేళ నన్ను పిలిస్తే విచారణకు తప్పకుండా వెళతా. మా ఫోన్లు ఏమైనా ట్యాప్ చేశారా? అంటూ ఎంతోమంది సినిమా వాళ్లు ఆందోళనతో అడుగుతున్నారు. ఏం చేసినా చివరికి ఏం సాధించిండు. ఉద్యోగం ఊడింది కదా? ఇవన్నీ ఎందుకు? ప్రశాంతంగా మన పని మనం చేస్తే సరిపోదా?" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





### శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో

## ఐమాక్స్ లైట్ ఓపెనింగ్

ముస్తాబాద్ మన సాక్షి గుంతక ప్రతినిధి ఏర్పుల రాజు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి నిధులతో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో ఐమేక్స్ లైట్ ఓపినింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గూడూరు గ్రామ %దీ=ూ% పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చీటి వెంకటనర్సింగ రావు గూడూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ మందటి నాంపల్లి గారు కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ యాదవ సంఘం అధ్యక్షులు జాంపెల్లి వెంకటేష్ కోశాధికారి మందటి మహేందర్ యాదవ సంఘ సభ్యులు మరియు యూవకులు తతితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న తలనీలాల టెండర్ వాయిదా



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండలం ముత్యంపేట- కొండగట్టు దేవస్థానం తలనీలాల టెండర్ ఈనెల 24- 7 - 2025 జరగాల్సి ఉండగా వాయిదా వేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ టెండర్ రద్దు చేస్తూ నూతన టెండర్ జారీ చేయడానికి నిర్ణయించడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీకాంత రావు తెలిపారు.

### బిజెపి అనుసరిస్తున్న బీసీ వ్యతిరేక వైఖరిపై

## ఆర్ కిష్ణయ్య మౌనం విడాలి...

**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్.**



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 23 హైదరాబాద్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చలేమని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం వైఖరి పట్ల ఆ పార్టీకి చెందిన బీసీ ఎంపీ ఆర్ కృష్ణయ్య మౌనం విడాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో. బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని, దేశ ప్రజలందరూ గమనించాలని ముఖ్యంగా తెలంగాణ ప్రజలు బిజెపి అనుసరిస్తున్న వైఖరిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం జన గణన లో కులగల చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసనసభలో బిల్లు చేసి గవర్నర్ ఆమోద ముద్ర వేసి కేంద్రానికి పంపితే షెడ్యూల్ నైన్ లో చేర్చకుండా కాలయాపన చేస్తూ బీసీలను ఒక పక్క మోసం చేస్తూ మరోపక్క స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్ చేయడం హాస్యాస్పదని ఆయన అన్నారు రాష్ట్రవ్యాప్తగా వెల్లువెత్తుతున్న బీసీ ఉద్యమానికి మద్దతు ఇచ్చినట్టుగా ఒకపక్క నటిస్తూ మరోపక్క అదే బీసీలను నట్టేట ముంచే విధంగా బీసీ బిల్లు కేంద్రంలో ఆమోదించకుండా చేయడం ఎంతవరకు సమంజసమో బిజెపిలోని బీసీలు ఆలోచించాలని తక్షణమే బీసీలు అందరూ బిజెపి నుంచి బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు బిజెపి పార్టీ రిజర్వేషన్ అంశాన్ని దెబ్బ కొట్టేందుకు కుట్ర పన్నుతూ ఉందని అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత అది రాష్ట్రానికి సంబంధించిన అంశమనినమ్మబలికేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందని కానీ అది కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ నైన్ లో చేర్చితే తప్ప అమలు కావడం సాధ్యం కాదని తమిళనాడులో జయలలిత ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆనాటి ప్రధాని వాజ్పేయి ని ఒప్పించి ఆ రాష్ట్రంలో షెడ్యూల్ 9 ను అమలు చేయించి నేడు 68% రిజర్వేషన్లు అమలు చేస్తున్న తమిళనాడు ను ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధంగా ప్రయత్నం చేయాలని అందుకు అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా

## గోదావరిఖని 1-టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి




మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని, సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్స్ తో తప్పుడు పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్ట్ చేసినట్లుగోదావరి ఖని 1-టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 29 వ తేదీన ఒక వ్యక్తి రామగుండం జనహిత, పాలకుర్తి మండలం, "నిజం నిప్పులాంటిది", అను మూడు ఫేస్ బుక్ అకౌంట్లను క్రియేట్ చేసి దానిలో మహంకాళి స్వామి మాజీ కార్పొరేటర్ ను కించపరిచే విధంగా వీడియోలను పెట్టినాడని, మహంకాళి స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అ పోస్టులకు సంబంధించి విచారణ చేసి టెక్నాలజీ సహాయంతో ఆ సోషల్ మీడియా గ్రూపులను క్రియేట్ చేసిన వ్యక్తిని పట్టుకున్నమని, సోషల్ మీడియా గ్రూప్ క్రియేట్ చేసిన అతని ఫోను సీజ్ చేశామని, అతనిని అరెస్టు చేసి కోర్టులో ప్రొడ్యూస్ చేశామని సీఐ తెలిపారు. రామగుండం లోని ఎస్టి కాలనీ చెందిన జరుపుల శ్రీనివాస్ (36) సంవత్సరాలు, కూలి పని చేసుకుంటున్నాడని,ఇతడు గతంలో ఆఫ్ టిప్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నెట్వర్క్ ప్రైవేటు కంపెనీలు జాబ్ చేసేవాడని, తర్వాత కొద్ది రోజులు పొలిటికల్ పార్టీలో యాక్టివ్ గా పని చేసినాడని, అతని ఆరోగ్యం సరిగా లేనందున 2023 నుంచి పొలిటికల్ గా స్తబ్దతగా ఉంటూ ఇంట్లోనే సోషల్ మీడియా గ్రూపులను ఆపరేట్ చేసుకుంటూ అప్పుడప్పుడు కూలి పని చేస్తూ జీవిస్తున్నాడని, తన వ్యక్తిగత కారణాలవల్ల అనవసరమైన పోస్టులు పెడుతూ రెండు పొలిటికల్ పార్టీల మధ్య గొడవ సృష్టించి, వ్యక్తిగతన దూషణలకు ఘర్షణలకు వాగ్వాదాలకు దారితిస్తూ, ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నందున అతనిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ విద్వేషపూరిత ప్రసంగాలు ఏదైనా ఒక వర్గం వారిని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలతో పోస్టులు పెట్టటం, ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడద్దని సోషల్ మీడియా గ్రూపులను మంచికి మాత్రమే సమాచారం చేరవేయడం కోసం మాత్రమే ఉపయోగించాలి తప్ప ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా సోషల్ మీడియా గ్రూపులను ఉపయోగించరాదన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇటుక సరఫరా ధర నిర్ణయం పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటుక బట్టీల యాజమాను లతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది. మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని అన్నారుప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమాన్యుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు. ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి , రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్య తో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పేదల పాలిట సీఎం సహాయనిధి ఆశాజ్యోతి

మురళీకృష్ణ మానవతా సేవలకు ప్రజల ప్రశంస

విశ్వనాథం, వెంకటేష్‌కు ఆర్థిక సహాయం అందజేత

రాజేంద్రనగర్, జూలై 23(మన సాక్షి గొంతుక)ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోంది. శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులోని పోచమ్మ బస్తికి చెందిన సేవెళ్ల విశ్వనాథం (రూ. 46,000), తోకల వెంకటేష్ (రూ. 30,000) కు మంజూరైన సహాయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, యువ నాయకుడు తోకల మురళీకృష్ణ చేతుల మీదుగా చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ స్వయంగా చెక్కులు అందించగా, లబ్ధిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సాయం తక్షణ ఉపశమనం కలిగించిందని, కుటుంబాలకు అండగా నిలిచిందని వారు వెల్లడించారు. ఆపద సమయంలో మురళీకృష్ణ అందించిన సహాయం మాకు జీవ బలంగా నిలిచింది. మేం ఎప్పటికీ మరిచిపోలేం" అంటూ భావోద్వేగంగా లబ్ధిదారులు స్పందించారు. ప్రజల సమస్యల పట్ల స్పందించే మానవతా దృక్పథంతో మురళీకృష్ణ నిరంతరం ముందుంటూ, సీఎం సహాయనిధి మంజూరులో కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో ఇటువంటి ప్రజా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.







## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 23 మనస్సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో నేడు ఈజీఎస్ వర్క్ సంభందించినా పనులను బుధవారం గర్వంధుల పెద్ద మల్లయ్యా ఇంటి నుండి కైలాస చిరంజీవి ఏంటి వరకు సైడ్ డ్రైన్ మరియు సీసీ రోడ్డుకి భూమి పూజ చేసి పనులని ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24 జులై 2025

# పెన్షన్ పెంచకుంటే ఉద్యమం మళ్లీ మోగుతుంది!

## వికలాంగుల హక్కుల వేదిక ఉద్యమానికి తెర లేపిన ఎన్‌పీఆర్డి

## సెర్ప్ కార్యాలయం ఎదుట ధర్నా సీఈఓ హామీతో తాత్కాలిక విరమణ



రాజేంద్రనగర్, జూలై 24 (మన సాక్షి గొంతుక ప్రతినిధి)వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కి పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్డి) ఆధ్వర్యంలో బుధవారం వికలాంగులు జోరుగా ఆందోళనకు దిగారు. జోరు వర్షాన్ని లెక్కచేయకుండా, సెర్ప్ రాష్ట్ర కార్యాలయం ఎదుట నినాదాలతో ధర్నా నిర్వహించారు.అనంతరం సెర్ప్ సీఈఓ దివ్యతో జరిగిన చర్చల అనంతరం హామీ మేరకు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. పెదవారికి అందాల పోటీలు.. వికలాంగులకు పెన్షన్ లేదుఈ సందర్భంగా ఎన్‌పీఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ… "పెదవారికి లక్షల నిధులు ఖర్చు చేసే ప్రభుత్వం, వికలాంగులపెన్షన్ పెంపుకు మాత్రం తలెత్తడం లేదు. ఇది న్యాయమా?" అని ప్రశ్నించారు.రూ.4,016 పెన్షన్‌ను రూ.6,000కి పెంచి, 2024 జనవరి నుంచే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న చేయూత పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన వైకల్యం కలిగిన వారికి రూ.20,000 ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని కోరారు.స్పందన లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తథ్యం జూలై 5 నుంచి 23 వరకు తహసీల్దార్, ఆర్డీవోలకు వినతిపత్రాలు, జూలై 17న 25 జిల్లాల్లో కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. "వాగ్దానాలు చేసి మోసం చేయడం తగదు. ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమం మళ్లీ భగ్గుమంటుంది," అని హెచ్చరించారు. చికిత్సా ఖర్చులతో సంక్షోభంలో వికలాంగులు ?ఎన్‌పీఆర్డి రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ మాట్లాడుతూ… "తీవ్ర వైకల్యం ఉన్న 15 వేలమంది మంచానికే పరిమితమయ్యారు. వైద్య ఖర్చులు భారీగాపెరిగినా, ప్రభుత్వం ఆదుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలి," అని సూచించారు. నైబర్‌హుడ్ సిబ్బందిపై అన్యాయం




నైబర్‌హుడ్ కేంద్రాల్లో పనిచేస్తున్న వికలాంగులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, అది సాకుగా పెన్షన్లు రద్దు చేయడం అన్యాయం అని విమర్శించారు. "వారికి మళ్లీ పెన్షన్లు ప్రారంభించాలి. కొత్తగా ఏర్పాటు చేస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో సీసీలుగా వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తాం: సీఈఓ దివ్య ధర్నా అనంతరం సెర్ప్ సీఈఓ దివ్య మాట్లాడుతూ, "పెన్షన్ పెంపు అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా. రెండు నెలల్లో పెండింగ్ పెన్షన్లను మంజూరు చేస్తాం. తీవ్రమైన వైకల్యం ఉన్న వారికి ప్రత్యేక అలవెన్స్, అలాగే ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లలో వికలాంగులకు వాటా కేటాయించేందుకు చర్యలు చేపడతాం" అని హామీ ఇచ్చారు.పాల్గొన్నవారు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కాషాప్ప, స్వామి, ఉపేందర్, నాగలక్ష్మి, మధుబాబు, కమిటీ సభ్యులు చంద్రమోహన్, ప్రకాశ్, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్, నర్సింలు, పిచందు, జిల్లా అధ్యక్షుడు భుజంగారెడ్డి, షాహిన్ బేగం, శేఖర్ గౌడ్, బాలయ్య, సుల్తాన్ రమేష్, లలిత, బాలకృష్ణ, మేరీ, మంగమ్మ, లావణ్య, గణేష్, శివ, పార్వతి, లక్ష్మిపతి, విజయలక్ష్మి తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# మృతదేహం లభ్యం

## మూడు రోజుల తర్వాత దొరికిన మృతదేహం



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23 విజయభాస్కర్గద్వాల ఈనెల 20న జూరాల ప్రాజెక్టు మీద ఓ కారు బైక్ ను ఢీకొట్టిన ఘటనలో మానవపాడు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు నదిలో పడి మృతి చెందాడు. మృతదేహం కోసం ధరూర్ ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో జాలర్ల సాయంతో పోలీసులు గాలింపులు చర్యలు చేపట్టారు. బుధవారం ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామ శివారులో గల కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం చేపల వేటకు వెళ్లిన జాలర్లకు కనిపించడంతో ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించారు. మహేష్ మృతదేహంగా గుర్తించినట్లు సమాచారం

## ఈ నెల26 వ తారీఖు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు రాక.



మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 23 విజయభాస్కర్రాష్ట్ర అధ్యక్షుడి ఏర్పాట్లను పరిశీలించడానికి రేపు ఉదయం 10 గంటలకు గద్వాల కు చేరుకోనున్న జిల్లా ఇంచార్జి యువనాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు %చీ% రామచంద్ర రావు గారు ఈ నెల 26 వ తేదీన సాయంత్రం గద్వాల కు చేరుకొంటారు రాత్రి గద్వాలలోనే బస అందులో భాగంగానే రేపు జిల్లా ఇంచార్జి డీకే స్నిగ్ధా రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఏర్పాట్లపై జిల్లా అధ్యక్షులతో చర్చించనున్నారు,జిల్లాలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలతో సమీక్ష కార్యక్రమం,ఉంటుంది కావున రేపు ఉదయం 10 గంటలకు మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు,అన్ని మోర్చాల అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు అందరూ పాల్గొనాలని తెలియజేస్తున్నాము

# ప్రజా నాయకుడి పై అపనిందలు వేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి బాలు కాయతి గారు జర్నలిస్టు ముసుగులో బిఆర్ఎస్ పార్టీ కి కట్టు బానిస లా వ్యవహరిస్తూ ప్రభుత్వంపై మా నాయకుడి పై అనవసర ఆరోపణలు చేయడం మీకు తగదుబిఓడిన గెలిచిన ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న మహా నాయకుడు కేకే మహేందర్ రెడ్డి పై అనవసరఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదు అన్నారుబిప్రభుత్వ నిబంధనల ప్రకారం మీ సతీమణికి స్థాన చలనం చేస్తే అది కక్ష సాధింపు ఎలాఅవుతుంది?బిలి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టాక్స్ కట్టకుండా ఉన్నది నిజం కాదా? ఆ మోసాన్ని గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారంటాక్స్ కట్టండి అంటే కక్ష సాధింపు ఎలా అవుతుంది?బిలి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనర్హులకు అడ్డగోలుగా అసైన్డ్ ల్యాండ్ ఇవ్వడం నిజం కాదా?బిలిఆనాటి ప్రభుత్వంలో అడ్డగోలుగా ఇసుక దొంగలు దోచుకున్నది నిజం కాదా? దాన్ని ఆపినందుకు దళితులపై దాడి చేసింది నిజంకాదా?బిలిగత ప్రభుత్వంలో చేసిన అరాచకాలని ప్రశ్నించకుండా నోరు మూసుకున్నది మీరు కాదా?ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండిఅర్హులకు పథకాలు అందేలా చేస్తున్న కలెక్టర్ మీకు మంచివాడు కాదు కానీ సిరిసిల్ల ను నిలువునా దోచుకున్న కేటీఆర్ మీకు మంచివాడాబి దయచేసి మీరు బీఆర్ఎస్ కండువా కప్పుకొని తిరగండి. మీడియా లో ఉండి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే తీసుకోవడానికి సిద్ధం గా ఉన్నాము కానీ ఇష్టారీతిన కాంగ్రెస్ పార్టీ పై మా నాయకుడి పై మాట్లాడితే బురద జల్లడానికి ప్రయత్నిస్తే తస్మాత్ జాగ్రత్త మీ పెయిడ్ బ్యాచ్ భరతం పడుత%శీ% బిడ్డ ఖబర్దార్ బాలు కాయతిఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అనిత మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ సీనియర్ నాయకులు ధీటి నర్సింలు ఉచిడి బాల్ రెడ్డి సద్ది మధు దుబ్బాక రాజు కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేసిన... కానిస్టేబుల్ పోచంపల్లి శంకర్



మన సాక్షి గొంతుక/మల్యాల (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండల కేంద్రానికి చెందిన దప్పు లక్ష్మి అనే మహిళ కాలు ఆపరేషన్ కోసం జగిత్యాలలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేరగా డాక్టర్స్ ఏబీ పాజిటివ్ రక్తం కావాలని చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ని సంప్రదించడంతో రామాంజనేయులు మల్యాలకి చెందిన కానిస్టేబుల్ పోచంపెల్లి శంకర్ కి ఫోన్ చేసి అడగడంతో ఆయన వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నాడు.

# పేదలకు ఇండ్లు ఇప్పిచ్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



మన సాక్షి గొంతుక్/జనగామ జనగామ పట్టణంలో అన్ని వార్డులో మరియ నియుజవర్గం లో లబ్దిదారులకు ఇందిరమ్మఇండ్ల పట్టాలు ఇప్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి యూత్ నాయకులు ఎండి అన్వర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించిన ఆరోగ్య ప్రదాత … జనగామ ప్రజలకు ఏ ఆపద అన్న అని పిలిచిన నేను ఉన్న అని వెన్ను తట్టే గొప్ప నాయకుడు మా పల్లా రాజేశ్వరెడ్డి ..తెలంగాణ లోనే మీలాంటి గొప్ప నాయకుడిని , ఎమ్మెల్యే ని చూడలేదు.. మీరు మా ఆ నియోజకవర్గనికి ఆ అల్లాహ్ పంపించిన గొప్ప నాయకుడు.. మీరు నూరేళ్లు చల్లగా ఉండాలి అని ..మీరు త్వరగా కొలుకోవలి అనిఆఅల్లానిప్రార్థిస్తున్నాను..ప్రజలకు మీ సేవలు ఎంతో అవసరం మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలి అని జనగామప్రజలుకోరుకుంటున్నారు , అని ..అల్లాహ్ ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లవేళలా మీకు మీ కుటుంబానికి ఉండాలని కోరుకుంటున్నామ అని , మరియు జనగామ నియోజకవర్గ%శీ% లో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకునేలా ప్రభుత్వం నుండి సొంత ఇల్లు కలని నెరవేర్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు ఎండి అన్వర్, ఎండి జహంగీర్, ఐయూబ్, రాజు, దిలీప్ లు కలిసారు.


# కేంద్ర పథకాలే బిజెపి అభ్యర్థులను గెలిపిస్తాయి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో బిజెపి మండల అద్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి పాల్గొని ప్రసంగించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ…బిజెపి నాయకత్వాన్ని తెలంగాణ లో కోరుకుంటుంది అన్నారు బచ్చన్నపేట మండలం బిజెపి మోడీ దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపించే విధానం ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు చూస్తున్నారు బిజెపి ని కోరుకుంటున్నారు అన్నారు. బచ్చన్నపేట మండలం లోని ప్రతి వార్డ్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ అన్ని స్థానల్లో బిజెపి పోటీ చేస్తుంది అన్నారు .కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త పని చేయాలి అన్నారు ప్రజా సమస్యలపైన పోరాటం లో బిజెపి ముందు ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ బేజాడి సిద్దులు,సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, చిరంజీవి, శ్రీకాంత్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మిన్నలాపురం జలంధర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు నీల కనకయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు రమేష్, ప్రవీణ్,చక్రపాణి బీజేవైఎం ఉపాధ్యక్షులు గణేష్ బూతు అధ్యక్షులు భాస్కర్, దాసారం భాస్కర్, సిద్దులు మరియు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి సోదరి వేలేరు మాజీ జడ్పీటీసీ చాడ సరిత రెడ్డి గారి సంతాప సభలో పాల్గోని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్,20వ వార్డు అధ్యక్షులు దావేర రాజు,పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం,యూత్ నాయకులు చెన్నూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

# దిగ్విజయంగా మహాలక్ష్మీ ఉచిత బస్సు..!



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ లో.. పాండు రంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగా రెడ్డి తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందని పాండురంగా రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లని, శ్రామికులని, ఇతర సిబ్బందిని, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ పాండురంగా రెడ్డి గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ ఆసరా

మృతుని కుటుంబానికి రూ 5,000 ఆర్థిక సాయం చేసిన వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్

కేశంపేట, జూలై 24 (మన సాక్షి గొంతుక,ప్రతినిధి):కేశంపేట మండలం లింగం ధన గ్రామానికి చెందిన వడ్డే రాములు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఆయన భార్య ఇంద్రమ్మ, కుమారుడు శివ తీవ్ర ఆర్థిక, మానసిక దుఃఖంలో జీవిస్తున్నారు. ఈ విషాద విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ స్పందించారు.రాములుతో తమ కుటుంబానికి కోలుకోలేని నష్టం వాటిల్లిందని గ్రామస్థులు చెబుతుంటే, ఆ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ నగదు సహాయాన్ని గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు చిన్న రామస్వామి చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు.“చిన్న సహాయం, గొప్ప భావన”ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ “పేదవారి పీడలు చూస్తే మనసు కలిచివేస్తుంది. ఇది పెద్ద సహాయం కాకపోయినా, అవసరమైన సమయంలో వారికి మనం అండగా ఉండటం మానవతా బాధ్యత,” అని అన్నారు.గ్రామ అధ్యక్షుడు చిన్న రామస్వామి స్పందిస్తూ మా నాయకుడు చేస్తున్న ఈ సహాయం మానవీయతకు నిదర్శనం. గ్రామస్థులంతా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు,” అని పేర్కొన్నారు.గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సహాయం అవసరమైన వారికి దైవం వరంలా ఉంటుంది. ప్రభుత్వ పథకాలు అందని స్థితిలో పార్టీ శ్రేణులు అండగా నిలవడం అభినందనీయం,” అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బాలస్వామి, నాగిళ్ల బాలయ్య, కానుగుల శ్రీను, నాగిల్ల కృష్ణ, కానుగుల భాస్కర్, గొడుగు చిన్న రాములు, నాగిళ్ల జంగయ్య, నాగిళ్ల ఇస్తారి, బ్యాగరి భీమయ్య తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ యువత పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరులో అధిక ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో విజయం సాధిస్తామని విశ్వాసం

## ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కల్పించాలి: శ్రీనివాస్ గౌడ్, నవీన్ రెడ్డి





మహబూబ్‌నగర్, జూలై 24 (మన సాక్షి గొంతుక):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుళ ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయాన్ని నమోదు చేస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ హామీలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి:ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, “స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలంగా పోటీ చేసి విజయం సాధించాలి. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది,” అని అన్నారు.“తులం బంగారం, స్కూటీలు, కౌలు రైతులకు రైతు భరోసా,మహిళలకు ?2,500 నగదు భృతి, ?4,000 పింఛన్ వంటి హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికి 18 నెలలు గడిచినా వాటిని నెరవేర్చలేకపోయింది,” అని విమర్శించారు.గ్రామస్థాయిలో బీఆర్ఎస్ నేతలే భరోసా:“ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగల సామర్థ్యం బీఆర్ఎస్ నాయకుల్లోనే ఉంది. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వెళ్లేందుకు కూడా మొహమాటపడుతున్న పరిస్థితి నెలకొంది,” అని శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు.పార్టీ విజయానికి కార్యకర్తలే బలం:ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలిచి అధికంగా జిల్లా పరిషత్ ఛైర్మన్లు, ఎంపీపీలు బీఆర్ఎస్ నుంచి రావాలని వారు పిలుపునిచ్చారు.“ప్రతి కార్యకర్త నియోజకవర్గస్థాయిలో కాంగ్రెస్ హామీల అసంపూర్ణతను ప్రజల్లోకి చాటాలి. మీ కృషి, సమర్పణతో పార్టీ పునర్వైభవం సాధ్యమవుతుంది,” అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమంలో అన్నదానం

మన సాక్షి గొంతుక న్యూస్ న్యూస్/జనగామ రూరల్: నర్మెట్ట మండలం వెల్దండ గ్రామానికి చెందిన మేక రాజు పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి సేవా సధన్ అనాధ వృద్ధ ఆశ్రమంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో పుట్టినరోజు జరుపుకుంటున్న మేక రాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఇప్పుడున్న యువత ఆదర్శంగా భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు వృద్ధులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో బొల్లం అవినాష్,గోరంతల వెంకటేష్, మరియు ఆశ్రమ నిర్వాహకులు రాజేశ్వరి పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, కొత్తూర్ మండలాల్లో రూ.3.43 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

షాద్‌నగర్, జూలై 24 (మన సాక్షి గొంతుక):షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే తమ రాజకీయ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ, కొత్తూర్ మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రోడ్లు, డ్వాక్రా భవనాలకు భూమి పూజ:నందిగామ మండలం మోత్కులగూడ గ్రామం నుంచి కేసారం వరకు హెచ్ఎండీఏ నిధులు రూ.1.20 కోట్లు వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే శ్రీనివాసులగూడ గ్రామం నుంచి మస్జిద్ మామిడిపల్లి వరకు రూ.58 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డుకూ పూజలు చేశారు.బండోనిగూడ గ్రామం నుంచి తండా వరకు రూ.1.25 కోట్లతో బీటీ రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతరం కొత్తూర్ మండలంలోని తీగాపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న డ్వాక్రా భవనానికి శంకుస్థాపన చేశారు.ప్రజల అభివృద్ధికి నిరంతర కృషి:ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు అందించేందుకు బడ్జెట్ పరంగా ఎలాంటి కాస్తా వెనుకాడకుండా పని చేస్తున్నాం. నియోజకవర్గ అభివృద్ధే మా ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం,” అని తెలిపారు.కార్యక్రమానికి హాజరైనవారు:ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో నందిగామ మండల అధ్యక్షుడు జంగా నర్సింహులు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కుమార స్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, బండోనిగూడ బుచన్న, మాజీ సర్పంచ్ కృష్ణ, డైరెక్టర్ నర్సింహులు, మల్లేష్, శేఖర్ గౌడ్, నవాజ్ రెడ్డి, శంకరయ్య, శివ, నరసింహ, సాములయ్య, మహేందర్, నవీన్ కుమార్ గౌడ్, దర్శన్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ దే విజయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ దే విజయం అని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జనగామ రూరల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూజనగామ మండలంలోని అన్ని గ్రామాలలో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలలో గెలిచి తమ సత్తా చాటుతామని,అన్ని స్థానాల్లో బీజేపీ పార్టీ దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు.గత పాలకులైన టిఆర్ఎస్ పార్టీ ఇప్పటి కాంగ్రెస్ పార్టీ ఇద్దరు ఒకటేనని ప్రజలను మభ్యపెట్టి మోసగించడం,అధికార దాహం తప్ప ప్రజలపై చిత్తశుద్ధి లేదని ఎటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేయలేదని,గత 11 సంవత్సరాలుగా గ్రామాలలో కేవలం 14వ, 15 వ ఫైనాన్స్ కమిషన్ కేంద్ర నిధుల ద్వారానే అభివృద్ధి జరిగిందని,ప్రజలు రానున్న ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీ గారి నాయకత్వానికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ మండలంలో అత్యధిక స్థానాలు గెలిచి తమ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి సరికొండ భాస్కర్ రెడ్డి, బీజేవైయం జిల్లా అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి,మహిపాల్,రమేశ్,నవీన్ కుమార్,జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టు ను సందర్శించిన డీఐజీ చౌహాన్



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 23 విజయ భాస్కర్‌దరూర్:జూరాలకు వరద ఉధృతి కారణంగా నదీ పరీ వాహక గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఐజీ చౌహాన్ సూచించారు. బుధవారం ఆయన గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి జూరాల ప్రాజెక్టును సందర్శించి పరిశీలించారు. జూరాల ప్రాజెక్టుకు వరద నీరు పెరగడం వల్ల నదీ పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గద్వాల,వనపర్తి జిల్లాల్లో చెరో ఆరు గ్రామాలు ముంపు కి గురి అయే అవకాశాలు ఉన్నందున జిల్లా అధికారులు ,ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24 జూలై 2025

# నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తాము



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 23, (మనసాక్షి గొంతుక) : దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి రైట్ మెయిన్ కెనాల్ ద్వారా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు.



అనంతరం రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి రైట్ మెయిన్ కెనాల్ మరియు చిటకోడూరు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఘన్‌పూర్ రిజర్వాయర్ రైట్ మెయిన్ కెనాల్ కింద 10 డిస్టిబ్యూటరీస్ అలాగే అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్ ద్వారా 20 డిస్ట్రిబ్యూటరీస్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు



నీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ కాలువల ద్వారా స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. రైతుల పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పంటలను కాపాడేందుకు ఆన్, ఆఫ్ పద్దతిలో 10రోజుల పాటు నీటిని విడుదల చేసి మరో పది రోజులు నీటి విడుదల ఆపనున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు గోదావరి నుండి నీటిని లిఫ్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వారి బాషా చూస్తే ఇలాంటి వారు రాజకీయాలలో ఉన్నారా అని బాధ కలుగుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో డిఎస్ వెంకన్న, నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శబాష్ రాజేంద్ర...

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంస

షాద్‌నగర్, జూలై 24 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... "రాజేందర్ మంచి వ్యక్తి, సేవా దృక్పథం ఉన్న నాయకుడు. ఆయన మనిషితనాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చటాన్‌పల్లి, రాంనగర్ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం తనకిచ్చే బహుమతి" అని చెప్పారు. సేవా కార్యక్రమాల వివరాలు:?? రక్తదాన శిబిరం బుచ్చిగూడ రోడ్డులోని రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసి పలువురు యువకులు రక్తదానం చేశారు. అన్నదానం %-% హాస్పిటల్ ఆవరణలో రోగుల బంధువులకు ఆహారం అందించారు.లయన్స్ క్లబ్ సేవా శిబిరాలు:లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో పర్వాన్ కాలనీలో మెగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవికుమార్, మదన్ మోహన్ రెడ్డి సమన్వయంతో ఈ శిబిరాలు విజయవంతమయ్యాయి.కిషన్‌నగర్ శివారులో వేద పాఠశాలలో కూడా అన్నదానం నిర్వహించారు.పాల్గొన్నవారు:పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, రవికుమార్, గడ్డమీద రమేష్, అక్కపల్లి శేఖర్ గౌడ్, ఖాలేద్ ఖాన్, చల్లా సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వాసు, ఇంద్రసేనారెడ్డి, విజయ్ రెడ్డి, నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, కుమార్, యాదగిరి గౌడ్, ఖాసీం ఖాన్, లయన్ శివానాగయ్య, లయన్ రామకృష్ణ రెడ్డి, లయన్ అశోక్, లయన్ నర్సింహా రెడ్డి, లయన్ వెంకట్ నాయక్, ఎర్ర శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమ విజయవంతానికి సహకరించిన సభ్యులకు లయన్ విజయేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ లో, మాజీ ఎంపీపీ, తాజా మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప కుమారుడు సిద్దాల దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ ఆషాడ మాసం అమ్మవారి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా:సిద్దాల చిన్న బీరప్ప, సిద్దాల అంజయ్య, భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రాజ్ కుమార్, బొక్క రాజేందర్ రెడ్డి, మదారి రమేష్, లక్ష్మణ్ ముదిరాజ్, విజయ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, దయానంద్,లలిత జగన్, నిర్మల, సుర్విలత, బిందు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ చింతకాని మండల స్థాయి కార్యశాల



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచుల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేసే విధంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచన మేరకు చింతకాని మండల కార్యశాల నేడు చింతకాని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో జరిగింది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసేలా ఎక్కువ ఓట్లు సాధించి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించారు.అన్ని ఎంపీటీసీ స్థానాల్లో జడ్పిటిసి స్థానంలో అన్ని గ్రామ పంచాయతీల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని దీనికి తగిన విధంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా కార్యశాల జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ప్రబారీగా ముందడపు సుబ్బారావు వచ్చారు.మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిలు గోదా మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు ఆలస్యం వరప్రసాద్, ఉపాధ్యక్షులు చింతల కృష్ణ, కోరిపెల్లి శ్రీను,కుందం అనంతరెడ్డి, కొండ వెంకన్న,కోట సికిందర్, చెన్నూరి నాగచారి, పోట్ల శ్రీను,కనకపుడి నాగయ్య,మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి,బూత్ అధ్యక్షులు పులి ప్రవీణ్, గోదాప్రసాద్,కొరిపల్లి శేషు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# విజ్ఞాన పీఠానికి రూ. 25 వేల వితరణ

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23 విజయ భాస్కర్ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు పట్టణంలో జిపిఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన విజ్ఞాన పీఠం అరక్షిత శిశు మందిరానికి రూ 25 వేల విరాళాన్ని దాతలు రేణుకాదేవి,రాంభూపాల్ రెడ్డి అందజేశారు. గత సంవత్సరం కూడా 30 వేల రూపాయలను అందించినట్టు వారు తెలిపారు. వీరు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన వీరి కుమార్తె లావణ్య రెడ్డి యుఎస్ లో ఉంటుంది. ఆమె జన్మదిన సందర్భంగా బుధవారం ఈ మేరకు శిశుమందిరానికి అందజేయడం జరిగిందనీ,బుధవారము విజ్ఞాన పీఠంలో అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. విజ్ఞాన పీఠంను నడపడానికి గాను దాతల నుండి విరాళాల సేకరించి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావణ్య తండ్రి రాంభూపాల్ రెడ్డి,తల్లి రేణుకా దేవి,అన్న అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## పార్కుల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి ఎమ్మెల్యే తలసాని..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 23 హైదరాబాద్ పార్కులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగించడమే కాకుండా ప్రకృతి మానవాళికి ఎంతో తోడ్పాటు అవుతుందని పిల్లల పౌష్టికత్వానికి మానసిక సంతోషానికి దోహదపడుతుందని అటువంటి పార్కుల పట్ల పార్కుల అభివృద్ధిలో స్థానిక ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ లోని మూడు పార్కులలో అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు 20 లక్షలతో ఏర్పాటు చేసిన పవర్ బోర్లను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అత్యధిక పార్కులు ఉన్న డివిజన్ గా సనత్ నగర్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఎప్పటికప్పుడు పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. అటువంటి పార్కుల అభివృద్ధిలో సనత్ నగర్ ప్రజలు భాగస్వామ్యమై ముందుకు రావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రతి నిధ్యం కల్పించాలి...



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 23 (మన సాక్షి గొంతుక ):వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థ ల్లో చతిస్గడ్ రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎమ్మార్వో ఎంపీడీవో ను స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ అచ్చంపేట ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రాన్ని అందజేసింది గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు మరియు జిల్లా పరిషత్తులలో నామినేషన్ సభ్యులుగా వికలాంగులను నియమించే నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రార్థించడం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు జవాన్ తవంతంగా అమలవుతాయని ఎమ్మార్వో ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థ సంస్థలు ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని స్థానిక సంస్థల ప్రతి నిధ్య సాధన కమిటీ ఎమ్మార్వో ఎంపీడీవో ను కోరారు ఈ కార్యక్రమంలో వికలాంగుల అధిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ గారు జిల్లా అధ్యక్షుడు శంకర్ గారు అచ్చంపేట టౌన్ కన్వీనర్ గణేష్ కుమార్ గారు నాయకులు ఆంజనేయులు గారు రవీందర్ గౌడ్ గారు సైదులు గారు తదితరులు పాల్గొన్నారు.


RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ ద్వంద వైఖరి పట్ల జర్నలిస్టుల ఆందోళన...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 23 హైదరాబాద్ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ ద్వంద వైఖరి అవలంబిస్తున్నారంటూ బుధవారం రోజు హైదరాబాదు నాంపల్లి లోని మీడియా అకాడమీ ఎదుట పలువురూ జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు శిక్షణ తరగతుల పేరిట మీడియా అకాడమీ యూనిటీగా జేబు సంస్థగా మార్చి వాడుకుంటున చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నీ వెంటనే తన పదవి నుండి మార్చాలని వారు డిమాండ్ చేశారు. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవి చేపట్టిన నాటి నుండి నేటి వరకు జర్నలిస్టుల సంక్షేమం వదిలి జర్నలిస్టులను వర్గాలుగా విభజిస్తూ తన పబ్బం గడుపుకుంటున్నాడని వారు ఆరోపించారు. వెంటనే శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్ పదవి నుండి తప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులతో పాటు యూట్యూబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయంలో బిసోళ్ల సురేందర్ ప్రత్యేక పూజలు


మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు పక్కన గల అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు బిసోల్ల సురేందర్ జయ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఆయన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బిసోళ్ళ అశోక్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్ ఆసుపత్రి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 23 హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి మంచి అరుదైన రికార్డు సాధించింది. గడిచిన ఆరు నెలల్లోనే 100 కిడ్నీ మార్పిడి చికిత్సలు విజయవంతంగా చేసి అరుదైన రికార్డ్ సాధించింది. దశాబ్ద కాలంగా ప్రతి సంవత్సరం 100 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ జరుగుతుండగా గత ఆరు నెలల్లోని 100 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశామని యూరాలజీ డాక్టర్ రామ్ రెడ్డి మన సాక్షి గొంతుక కి తెలిపారు. రెండు సంవత్సరాల వ్యవధిలో 350 రోబోటిక్ సర్జరీలు చేశామని కాగా దేశవ్యాప్తంగా అత్యధిక కిడ్నీ మార్పిడిలు చేసే మూడు టాప్ వైద్య సంస్థలలో నిమ్స్ ఆసుపత్రి ఒకటిగా ఉందని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన తోటి డాక్టర్ల బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులలో మరింత గొప్ప సేవల దిశగా నిమ్స్ ఆసుపత్రి ఉండబోతుందని హెడ్ డాక్టర్ రామ్ రెడ్డి తెలిపారు.

## వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ఆయన మాట్లాడారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ళను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఇంటింటా సర్వే

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం.అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొర్రె చందు ఆధ్వర్యంలోజై బాపు, జై భీమ్ ,జై సం విధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రతి ఒక్క కుటుంబానికి కూడా పథకాలు లబ్ధి పొందని వారికి ముందు ముందు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పక్షాన రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ కు వివరించి ప్రతి ఒక్క కుటుంబానికి తప్పకుండా అందేలా చూస్తామని ఎవరు కూడా అధైర్యపడవద్దని ప్రజలకు పార్టీ పక్షాన హామీ ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గొర్రె చందు, పెద్దపల్లి జిల్లా ప్రచార కార్యదర్శి జూల లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రచార కార్యదర్శి జూల లింగయ్య బీసీ సెల్ జిల్లా కార్యదర్శి నక్క రాజ్ కుమార్ ,మాజీ వార్డు సభ్యులు బూరుగు రవి గౌడ్, జూపాక లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మడేలయ్య బోనాల జాతర

మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, జులై 23.రామకృష్ణాపూర్ పట్టణంలోని బిజోన్ రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి ఆధ్వర్యంలో రజకుల కుల దైవం మడేలేయ్య,సీతాలమ్మ బోనాల జాతర ఘనంగాబుధవారంనిర్వహించారు.మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు చేసి రజక సంఘం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ బి జోన్ సెంటర్ నుండి నాగార్జున క్వార్టర్స్ ఓసి నుండి అమరవాది చెరువు సమీపంలోని మడేలేయ్య స్వామి



గుడి వద్దకు పెద్ద ఎత్తున వెళ్లి బోనాలు సమర్పించారు. అనంతరం బిజోన్ రజక సంఘం అధ్యక్షుడు నడిగోట తిరుపతి మాట్లాడాతూ... ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో రజకుల కుల దైవం అయిన మడేలయ్య కు భక్తి శ్రద్ధలతో బోనాలు చేసి, నైవేద్యాలు సమర్పిస్తామని అన్నారు.దేవుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నడిగోట శంకర్, కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పున్నం సమ్మయ్య,తిరుపతి, కనకయ్య,రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ పోగుల మల్లయ్య, జిల్లా కార్యదర్శి రాములు, సహాయ కార్యదర్శి పైతరి ఓదెలు, సంఘం సభ్యులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గట్టు సంఘం స్వర్ణ మల్లికను ఆదర్శంగా తీసుకోవాలి

మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23 విజయభాస్కర్గట్టు సంఘం స్వర్ణ



మల్లికను జూనియర్ న్యాయవాదుల అంతా ఆదర్శంగా తీసుకొవాలని జిల్లా జడ్జి ప్రేమలత సూచించారు. బుధవారం గద్వాల బార్ అసోసియేషన్ లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సీనియర్ న్యాయవాది గట్టు సంఘం సురేష్ కుమార్తె గట్టు సంఘం స్వర్ణమల్లికను బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు ఘనంగా శాలువాలు పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రేమలత మాట్లాడుతూ గద్వాల బార్ కు చెందిన సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ కుమార్తె స్వర్ణ మల్లిక జడ్జిగా ఎంపిక కావడం పట్ల అభినందించారు. జూనియర్ న్యాయవాదులు కూడా గట్టు సంఘం స్వర్ణ మల్లికను ఆదర్శంగా తీసుకొని జడ్జిలుగా ఎంపిక కావడానికి ప్రయత్నించాలని కోరారు.అమ్మానాన్నలతో పాటు సోదరుడు న్యాయవాది సంతోష్, యూకే( ఇంగ్లాండ్ )లో ఉన్న చెల్లి గట్టు సంగం శివ జ్యోతి ల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. జడ్జికి ఉండాల్సిన లక్షణాలు గౌరవం గురించి నాన్న నాకు తరచూ చెప్పేవాడని తెలిపారు దీంతో జడ్జి కావాలని కోరిక నాలో బలంగా నాటుకుందని దాన్ని సాధించే దిశగా అడుగులకు ముందుకు వేస్తూ లక్ష్యాన్ని చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎస్ రవికుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వి రవికుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి టి లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమ పూజిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఉదయ నాయక్, న్యాయవాదులు మనోహర్ ఇస్మాయిల్ మధుబాబు రాధాకృష్ణారెడ్డి జై సింహా రెడ్డి ఖాజా మోహీనోద్దీన్, రఘురాం రెడ్డి, ఇస్మాయిల్, గంగాధర్, శ్రీకాంత్, సుధాకర్, ఆనంద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## యోగాతోటే సంపూర్ణ ఆరోగ్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, జులై 23.సంపూర్ణ ఆరోగ్యానికి చక్కటి మార్గం యోగ అని మందమర్రి ఏరియా జి.ఎం దేవేందర్ అన్నారు. స్థానిక జీ.ఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.యోగాతో ఆరోగ్యంగా ఉండడమే కాకుండా చేసేవృత్తుల్లో నైపుణ్యత పెరుగుతుందన్నారు. క్రమశిక్షణ గల జీవితానికి యోగ ఎంతో అవసరమని పేర్కొన్నారు. చక్కటి ఆహార నియమాలతో ప్రతిరోజు యోగా సాధన చేస్తే మనిషి ఆయుర్దాయం పెరుగుతుందని తెలిపారు. గత నెల రోజులుగా జి.ఎం కార్యాలయంలోని అధికారులకు ఉద్యోగులకు నిర్వహిస్తున్న యోగా శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి.ఈ సందర్భంగా జి.ఎం యోగా గురువు ములకాల శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, విజయ ప్రసాద్,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, సీనియర్ పి.ఓ శంకర్, జి.ఎం కార్యాలయం ఫిట్ కార్యదర్శి సి.వి రమణ, ఆఫీసు సూపర్ ఇంటెండెంట్ రాజలింగు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## వర్షాల నేపథ్యంలో నీరు నిలిచే ప్రదేశాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 23 హైదరాబాద్ హైదరాబాద్ నగరవ్యాప్తంగా కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదనీరు నిలిచే ముఖ్య ప్రదేశాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. మియాపూర్ కొండాపూర్ గచ్చిబౌలి కూకట్ పల్లి బాలానగర్ ప్రాంతాలలో సిల్ట్ తొలగింపు పనులను ఆయన దగ్గరుండి పరిశీలించారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి హైడ్రా మాన్సూన్ సిబ్బంది పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. వరద ముంపు ప్రాంతాల్లో నిత్యం సేవలందించే స్టాటిక్ టీమ్స్ అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అలాగే వంతెనలపై వర్షపు నీరు వెళ్లేలా పైపుల్లో ఉన్న మట్టిని తొలగించాలని ఆయన జిహెచ్ఎంసి సిబ్బందిని ఆదేశించారు. మ్యాన్ హోల్ మూతలను తీసిన ప్రదేశాలలో ప్రజలు గుర్తించే విధంగా సింబల్స్ ఏర్పాటు చేయాలని అక్కడ సిబ్బంది కూడా ఉండాలని ఆయన సూచనలు చేశారు. హైడ్రా కమిషనర్ పర్యటన నేపథ్యంలో మియాపూర్ కొండాపూర్ గచ్చిబౌలి కూకట్ పల్లి బాలానగర్ పోలీస్ అధికారులతో పాటు ట్రాఫిక్ సిబ్బంది హైదరాబాద్ మాన్సూన్ సిబ్బంది కమిషనర్ వెంట ఉన్నారు. కమిషనర్ రంగనాథ్ ఇచ్చిన సలహాలను సూచనలను వారు జాగ్రత్తగా విన్నారు.



## ఘనంగా బోనాలు శాకంబరీ గోరింటాకు ఉత్సవాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి:మందమర్రి జూలై 23.

మందమర్రి ఏరియాలోని ఇల్లందు క్లబ్లో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాలు, శాకాంబరి ఉత్సవాలు, గోరింటాకు వేడుకలుఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూప రాణి, దేవేందర్ ఆధ్వర్యంలో అధికారుల సతీమణులు, మహిళలు, యువతులతో గోరింటాకు పెట్టడం జరిగింది. అదేవిధంగా అమ్మవారికి లేడీస్ క్లబ్ మెంబర్స్ బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ... ప్రతి ఏడాది ఆషాడ మాసంలో వర్షాలు పడడం వలన వాతావరణం చల్లబడి ఒంట్లో వేడి అలాగే ఉంటుందని బయటి వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉన్నందున రోగ నిరోధక శక్తిని పెంచి రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకుని వేడుకలుజరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రెటరీ మనీ, ట్రెజరర్ కవిత, జాయింట్ ట్రెజరర్, సుజాత, కమిటీ మెంబర్స్ సుల్తానా, శ్రీలత, రాధిక, క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24
జులై 2025

# మహిళలకు కోటీశ్వరులు చేయడమే
# కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**10 ఎళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు ఎమ్మెల్లే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్**



మన //సాక్షి// గొంతుక //గోదావరిఖని//కార్పొరేషన్ గోదావరిఖని..నాటికీ మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణులు చేసి రు. 6680 కోట్ల ప్రయాణ చార్జీలను అదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళా మండలి అందరికీ రామగుండం నియోజకవర్గ మహిళలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాగూర్ గారు ఈరోజు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు గోదావరిఖని బస్టాండ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం మహిళల గౌరవానికి, సమాజంలో సమాన హక్కులకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుములరేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో పెట్టి చూపిస్తాం ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారుఈ చారిత్రాత్మక పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భాధ్యతలను తగ్గించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛకు బలమైన దిశను అందించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాకుండా %-% మహిళల జీవితంలో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా మారిందని కొనియాడారు.దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల రవాణా అవసరాల్ని అందరికీ సమానంగా అందిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే సంకల్పానికి. ఆర్ టి సి.నిలబడి ఉందన్నారు.మహా లక్ష్మి పథకం అమలులో 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా, ఈ సందర్భంగా ఆర్టీసీ లో అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం కొనసాగింపు కోసం అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని డిపో మేనేజర్ ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ప్రజలు తదితరులు ఉన్నారు



## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్

మన సాక్షి గొంతుక ప్రతినిధి:క్యాతన్ పల్లి మున్సిపాలిటీ, జూలై 23. బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం రవీందర్ జన్మదిన సందర్భంగా అమరవాది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జిలకర మహేష్,సత్తయ్య,సాయిరాం, రాము,కిరణ్,యువకులు, టీచర్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని రేసులో హనుమాన్ల తిరుపతిరెడ్డి....

**టిపిసిసి ఉపాధ్యక్షులు ,గాంధీభవన్ ఇన్చార్జి టి .కుమార్ రావు ని కలిసి వినతిపత్రం ఇచ్చిన హనుమాన్ల తిరుపతి రెడ్డి...**

మన సాక్షి గొంతుక /తోరూర్ జులై 23.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి బుధవారం గాంధీభవన్ ఇంచార్జ్ కుమార్ రావు ని కలిసి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసు లో నా పేరు పరిశీలించగల రని వినతి పత్రాన్ని సమర్పించారు, ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలు నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అధికారం లేకపోయినా కంటికి రెప్పలా కాపాడుకుంటూ, పాలకుర్తి నియోజకవర్గం రాజకీయ అపర మేధావి ఎర్రబెల్లి దయాకర్ రావు పై అతి తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కొరకు నా వంతు కృషి చేశానని ఇక ముందు కూడా ఏ ఎన్నికలు వచ్చిన నా వంతు కృషి చేస్తానని తెలిపారు,వినతి పత్రం అందించిన వారిలో తోరూర్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి , తొర్రూర్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరుగు మల్లేశం గౌడ్ లు ఉన్నారు.

## జర్నలిస్ట్ కేపీ వాహానం పై దాడి బాధాకరం

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్.. షాద్నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాషా (కే పి) షాద్నగర్ లో.. వార్తలు ఉన్నది



ఉన్నట్టు రాస్తుంటే.. కొంతమంది దుండగులు.. వాహనం ధ్వంసం చేయడం అద్దాలు పగలగొట్టడం.. మంచి చర్య కాదని.. సీనియర్ జర్నలిస్ట్ స్టిక్కర్ శ్రీకాంత్ తెలియజేస్తూ.. జర్నలిస్టులు లేకుంటే పార్టీలు వెలుగులోకి రావు.. జర్నలిస్టులు లేకుంటే నాయకులు పుట్టరు.. అలాంటి జర్నలిస్టులపై దాడులు ఎంతవరకు ప్రశ్నించారు. జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేసిన సంఘటనలో షాద్ నగర్ లో.. సీనియర్ జర్నలిస్ట్...తో.. మహేశ్వరం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ భేటీ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు వ్యతిరేక వార్తలు రాస్తే చట్టపరంగా వెళ్లాలి.. లేదా పత్రిక పరంగా ఖండించాలి.. అంతే తప్ప అప్రజాస్వామికంగా దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇలాంటి చర్యలను సహించ కూడదని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వారి తరపున పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేపీ వాహనంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని కానీ జర్నలిస్టులు శాశ్వతం అని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనాలను సహించబోమని నిందితులు ఎవరైనా చట్టపరంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.




## కొత్త రేషన్ కార్డుల పంపిణీ

మన సాక్షి గొంతుక ,:అందుగులపేట, జూలై 23 .మందమర్రి మండలంలోని అందుగులపేట సాయి మిత్ర గార్డెన్స్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి మహిళలు మంగళవారం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కులు,కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మహిళల సాధికారత కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలపై మంత్రి వివరణ ఇచ్చారు. మహిళల జీవితాలలో పాజిటివ్ మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, వారి సామాజిక పాత్రను గుర్తించేందుకు ముఖ్య వేదికగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి ఆర్ డి ఓ ఆర్ డి ఓ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## వర్షాకాల సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష

రాజేంద్రనగర్, జూలై 24(మన సాక్షి గొంతుక)రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వర్షాకాల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసి, హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్ అధికారులతోపాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలి“వర్షాకాలంలో డ్రైనేజీలు బ్లాక్ కావడం, రోడ్లపై నీరు నిలవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ప్రజలకు అసౌకర్యం కలగకూడదు. అధికారులు ముందే అప్రమత్తంగా ఉండాలి” అని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టినియోజకవర్గంలోని వివిధ వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తడిసి ముద్దవుతున్న కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలిప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణ స్పందన కల్పించేలా సంబంధిత యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## శివాలయ పునర్నిర్మాణ ఉత్సవాలకు జనసేన పార్టీ నాయకులను ఆహ్వానించిన నిర్వాహకులు ...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ జులై 23.పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణంలో ఈనెల 31వ తేదీన పాటి మీద జరిగే శివాలయ దేవాలయం పునర్మాణం ఉత్సవాలకు హాజరు కావాలని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్, అదేవిధంగా ముఖ్య నాయకులు పస్తం లక్ష్మణ్ పల్లెర్ల రమేష్, వడ్లూరి రజినీకాంత్ చింతల మధు, గట్ల సతీష్, జక్కుల శంకర్ లను ఆలయ పునర్నిర్మాణదాత పత్తి సమ్మయ్య, కమిటీ సభ్యులు పత్తి లక్ష్మణ్, పత్తి పవన్, కొండపల్లి సాంబ , సిరిగిరి రాంబాబు, పేర్ల సంతోష్, బుధవారం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులతోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ తీరుపై మండిపడ్డ జర్నలిస్టులు



మన సాక్షి గొంతుక/తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు పునఃశ్చరణ తరగతులను నిర్వహించాల్సి ఉండగా ఓ యూనియన్ స్వలాభం కోసం వారి సహకారంతో మిగతా జర్నలిస్టు సంఘాలను తప్పుదోవ పట్టిస్తు ఇంతకు దిగజారుతారా అని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చర్యలను వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా విలేకరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బుధవారం ప్రెస్ అకాడమీ కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు అక్కడికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పునఃశ్చరణ తరగతులను టియుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బ్యానర్ ఏర్పాటు చేయడం పట్ల మిగతా సంఘం నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ డౌన్ డౌన్, ఏకపక్ష నిర్ణయాలు నశించాలి అంటూ జర్నలిస్టులు తమ నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు మాట్లాడుతూ.. ప్రెస్ అకాడమీ చైర్మన్ నిర్ణయాన్ని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న విలేకరుల పునఃశ్చరణ తరగతులను పియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో వారి సహకారంతో జరుగుతున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తగదన్నారు.రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు సుమారు 70 మందిని ఎంచుకోవడంలో ఆంతర్యం ఏమిటని మిగతావారు అక్రిడేషన్ జర్నలిస్టులు లేరా వారు శిక్షణ తరగతులకు పనికిరారా అని సైదులు ఘాటుగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో పెస అకాడమీ చైర్మన్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చైర్మన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులతో పాటు రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో గణేష్ జిల్లా కమిటీ నాయకులు దేవేందర్ నరసింహారెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్, రాజేంద్రనగర్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా ఆమనగల్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు ఈ ఆందోళనలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# వరద ముంపు ప్రాంత పరిశీలన

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మున్సిపాలిటీలో వరద ముంపు ప్రాంతాలైన రెండో వార్డులో ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీలను పరిశీలించిన మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ వెంటనే తగు చర్యలు చేపడతానని తెలిపారు.రెండో వార్డ్ కాంగ్రెస్ నాయకులు బాజీ అక్కడ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.




## పి ఆర్ టి యు సభ్యత్వం కార్యక్రమం

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామాల్లో మన ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాల లో పి ఆర్ టి యు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కందుకూరు మండల పిఆర్టియూ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి , ప్రధాన కార్యదర్శి దేవేందర్ , గౌరవ అధ్యక్షులు శ్రబుచ్చప్ప , అసోసియేట్ కట్ట గోపాల్ , ధనంజయ , గోవర్ధన్ మరియు రవీందర్ రెడ్డి మా పాఠశాలను సందర్శించి, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మనాయక్ , ఉపాధ్యాయులు శ్రీకాంత్ మరియు భరత్ పాల్గొని సహకరించారు.

## ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన




జులై 23 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మోత్కూర్- రాయగిరి ప్రధాన రహదారిలో ఏఎస్ఐ సైదులు మాట్లాడుతూ సైబర్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే అక్కడక్కడ దోపిడీలు దొంగతనాలు చైన్ స్నాచింగ్లు జరుగుతున్నాయి కాబట్టి పని మీద వేరే ఊర్లకు వెళ్ళవలసి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలి,అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్ గంజాయి లాంటి వాటికి అలవాటు పడి జీవితాలు కోల్పోతున్నారు, కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారు ఎక్కడ తిరుగుతున్నారు అని ఒక కంట కనిపెడుతూ ఉండాలని,ముఖ్యంగా టీనేజ్ పిల్లలకు మొబైల్ ఫోన్లకు అలవాటు పడి సోషల్ మీడియాలో వచ్చేటువంటి నిజమే అని అనుకోని సరైన అవగాహన లేక తప్పులు చేసే అవకాశం ఉన్నది కాబట్టి,చదువులపై దృష్టి పెట్టే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు దయల్ చేసి సమాచారం అందివ్వాలి అని అన్నారు, ఆన్లైన్లో జరిగే మోసాలను గుర్తించి కొత్త వ్యక్తులు డబ్బులు పంపమని గాని మీకు లాటరీ తగిలింది, అని మీరు కార్ గెలుచుకున్నారు,గిఫ్ట్ గెలుచుకున్నారు,ముందు సర్వీస్ చార్జీలు ఉంటాయి,అమౌంట్ పంపించండి మీ పేరు మీద రిజిస్టర్ చేస్తాము అంటే నమ్మొద్దు,మీ పేరు మీద కొరియర్ పార్సల్ వచ్చింది, దీంట్లో మాదకద్రవ్యాలు ఉన్నవి,మీ మీద కేసు ఫైల్ అయితది కేస్ కాకుండా ఉండాలంటే డబ్బులు పంపించాలని డిమాండ్ చేస్తే, భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి,అన్నోన్ నెంబర్ నుంచి ఫోన్ కాల్ చేసి అడగంగానే మీరు డబ్బులు పంపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు,ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, ప్రేమలత,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి జులై 23.మందమర్రి మండలంలోని ఎరువుల దుకాణాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ.... ఎరువుల డీలర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మినా అలాగే రైతులకు ఇతర ప్రొడక్టులను లింక్ చేసి అమ్మినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ ఎరువుల దుకాణము నందు స్టాకు నిలువలు ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించవలెనన్నారు. రైతులు యూరియా ఎరువు కొరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వానాకాలం సీజన్ కు గాను సరిపడా స్టాకును జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు తెప్పించడం జరుగుతుందని, రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడి పంట భూములను నిస్సారం చేయకూడదని, అదే విధంగా రైతులు నానో యూరియా, నానో డీఏపీ ల పైన మొగ్గు చూపాలని సూచించారు.

ఈ వానాకాలం సీజన్ కు గాను రైతులకు కావలసినవి అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయానికి సంబంధించన సందేహాలు, సలహాలకు మండల వ్యవసాయ అధికారిని లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.




## విద్య సంస్థల బంధు విజయవంతం.

ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి దండుగుల మురళీ కృష్ణ.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.బచ్చన్నపేట మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ స్కూలు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైతం బందుకు మద్దతు తెలిపారని అన్నారు. అనంతరం దండుగులమురళీకృష్ణ మాట్లాడుతూ.ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ డిఈఒ పోస్టులు భర్తీ చేయాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి. అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలి. గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్పాసులు ఇవ్వాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి ఎన్ ఈ పి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల నాయకులు అఖిల్ ,రాకేష్, అరవింద్, మధు, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు భానుచందర్ చేతుల మీదుగా జాతీయ పురస్కారం

షాద్‌నగర్, జూలై 25 (మన సాక్షి గొంతుక):మార్షల్ ఆర్ట్స్ రంగంలో 21 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించిన షాద్‌నగర్‌కు చెందిన కేశవ్ గౌడ్‌కు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన గుర్తింపు లభించింది. విజయవాడలో వై ఎం కె అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో సినీనటుడు భానుచందర్ చేతుల మీదుగా 'నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చత్రపతి అవార్డు' అందుకున్నారు ఉచిత శిక్షణ, అంతర్జాతీయ పోటీలకు విద్యార్థుల తయారీకేశవ్ కరాటే




అకాడమీ ఇంటర్నేషనల్ ఫౌండర్‌గా ఆయన ఇప్పటివరకు వేలాదిమందికి ఉచితంగా శిక్షణ ఇచ్చారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చేలా విద్యార్థులను తీర్చిదిద్దారు. ఇప్పటివరకు 5,483 కరాటే టోర్నమెంట్లు నిర్వహించిన ఆయన, రెండు అంతర్జాతీయ ఈ-కాటా ఛాంపియన్‌షిప్‌లను విజయవంతంగా జరిపారు.రికార్డుల్లో చోటు %-% సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్రవండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఐ-రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటి గుర్తింపులు పొందిన కేశవ్ గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ వినూత్నంగా పని చేస్తున్నారు.



## అన్ని స్థానాల్లో బిజెపి పోటీకి సిద్ధం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో బిజెపి మండల అద్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి పాల్గొనిసమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూబిజెపి నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారుఅనిబిజెపి మోడీ దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపించే విధానం ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు చూస్తున్నారు బిజెపి ని కోరుకుంటున్నారు అన్నారు,బచ్చన్నపేట మండలం లోని ప్రతి వార్డ్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ అన్ని స్థానల్లో బిజెపి పోటీ చేస్తుంది అన్నారు కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త పని చేయాలి అన్నారు ప్రజా సమస్యలపైన పోరాటం లో బిజెపి ముందు ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ బేజాడి సిద్దులు,సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, చిరంజీవి, శ్రీకాంత్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మిన్నలాపురం జలంధర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు నీల కనకయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు రమేష్, ప్రవీణ్,చక్రపాణి బీజేవైఎం ఉపాధ్యక్షులు గణేష్ బూతు అధ్యక్షులు భాస్కర్, దాసారం భాస్కర్, సిద్దులు మరియు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

జులై 23 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ఎస్ఎఫ్ఐరాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ను ఆత్మకూరు మండలంలో నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రితిక్, ప్రణయ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని,ప్రభుత్వ బడులలో సౌకర్యాలు లేని, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించలేదని,మరోవైపు ప్రవేటు విద్యాసంస్థల్లో విచ్చలపేట ఫీజుల దోపిడీకి విద్యార్థులు గురవుతున్నారని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ గత ఆరు సంవత్సరాల నుంచి 8150 కోట్లు పెండింగ్లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని, విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగాఈ విఫ్లమైందని,అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, తెలంగాణ విద్యాసంస్థలు అంటేనే గురుకులాలని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో రోజుకు ఫుడ్ పాయిజన్ జరుగుతున్న అనేక మంది విద్యార్థులు చనిపోతున్న, కనీసం మంత్రులు గాని ఎమ్మెల్యే గాని అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, గురుకులాలో పూర్తిగా అధ్యయనాలు కొనసాగుతున్నాయని,సంక్షేమ హాస్టల్లు శిథిలా వ్యవస్థలో ఉన్నయని,ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి,ప్రైవేట్ కార్పొరేట్ గురుకుల విద్యాసంస్థల్లో జరిగిన ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలి,అద్దె భవనంలో నడుస్తున్న ఎస్ఎంఎచ్ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వానికి చలనం రావడం లేదు కాబట్టి బంద్ నిర్వహించడం జరుగుతుంది,ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వేముల బిక్షం,సత్యనారాయణరెడ్డి ,ఏపూరి బుగ్గ రాములు,ఎరుకల వెంకన్న, మణికంఠ తదితరులు పాల్గొన్నారు,



## కాంగ్రెస్ నేత దారవేణి రాజయ్య కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని// రామగుండం నియోజకవర్గం పాలకుర్తి.తల్లి దారవేణి రాజమల్లమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారు బుధవారం వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారుదారవేణి రాజయ్య గారితో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.రాజమల్లమ్మ గారి మృతి వ్యక్తిగతంగా తీరని లోటని మనాలి ఠాకూర్ గారు అన్నారు. అనంతరం దివంగత ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రాజమల్లమ్మ గారికి ఘన నివాళులు అర్పించారు

## రక్త దానం చేసిన... యువకుడు



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండల కేంద్రానికి చెందిన మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం అవగా విషయం తెలుసుకున్న మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పొనగంటి గౌతమ్ రాజ్ స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్ళి రక్తదానం చేశారు. దీంతో అత్యవసరంగా రక్త దానం చేసినందుకు పలువురు గౌతమ్ ను అభినందించారు.

## కొండగట్టు అంజన్న హుండీ లెక్కింపు....



మన సాక్షి గొంతుక /మల్యాల (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండలం ముత్యంపేట -కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానం నందు టి. శ్రీకాంతా రావు, కార్యనిర్వహణాధికారి %ు% ఉప కమీషనర్ ఆధ్వర్యములో బుధవారము రోజున శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారిచే (12) హుండీలు (53 )రోజులకు గాను విప్పి లెక్కించగా హుండీ ఆదాయము రూ? 01,10,03,402/- లు సమాకురాయి. మిశ్రమ వెండి, బంగారము తిరిగి బ్యాగ్ లో వేసి సీల్ చేసి హుండీలో భద్రపరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. విదేశీ కరెన్సీ (61) వచ్చాయి.హుండీ లెక్కింపు కు రాజమోగిలి, పరిశీలకులు దేవాదాయ శాఖ జగిత్యాల పర్యవేక్షించారు. ఈ లెక్కింపు కార్యక్రమం లో పర్యవేక్షకులు దేశిని సునీల్ కుమార్, నీల చంద్రశేఖర్, గుండి హరిహరనాథ్ , టి. కపీంధర్, స్థానాచార్యులు, ఆలయ సిబ్బంది, ఏ.ఎస్.ఐ, మహిళాకానిస్టేబుల్, హోంగార్డ్స్, బ్యాంక్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# యాచారం మండలంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

-యాచారం మండల టిడిపి -నూతన అధ్యక్షులు గౌర నరసింహ ప్రధాన కార్యదర్శిగా సపవత్ అర్జున్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల కేంద్రము లోని తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి అసెంబ్లీ, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అంటే పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని కొనియాడారు. యాచారం మండల టిడిపి నూతన అధ్యక్షులుగా గౌర నరసింహ, ఉపాధ్యక్షులుగా నక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సపవత్ అర్జున్ నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శిగా నాల నరసింహగుప్త, నర్రె యాదగిరి, కార్యదర్శులుగా కొమ్మ యాదయ్య, గోట్ట రవీందర్, దేవరకొండ యాదయ్య, కోశాధికారి ఇంజమల్ల దాసు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చింతకింది చక్రపాణి, జక్కా రామ్ రెడ్డి, వంగల కృష్ణ, మెట్టు దామోదర్ రెడ్డి, యాచారం మండల టిడిపి నాయకులు కొల్లోజు వీరాచారి, కొంగర వెంకటరెడ్డి, రామిడి హర్షవర్ధన్ రెడ్డి, దండు సుధాకర్ గౌడ్, పగడాల ఆనంద్ యాదవ్, బోధనపెల్లి బుచ్చిరెడ్డి, కొంగల్ల మల్ రెడ్డి , గోరిగ బీరప్ప, కొంగర జంగయ్య, కొండాపూర్ యాదయ్య, కొండాపూర్ యాదయ్య, తెలగమల్ల శ్రీరాములు, నారిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో భారీ వర్ష సూచనలు ఉన్నందున

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 23 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు మండల పరిధిలోని ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉంటు సేవలు అందించాలని సూచించారు. భారీ వర్షాలు దృష్ట ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాల దృష్ట కడెం ప్రాజెక్టు నుండి గోదావరి నదిలోకి నీళ్లు వదిలి అవకాశం ఉన్నందున గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నది పరివాహక ప్రాంతాల్లో కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు.జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కూలీ పోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారులోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళ వద్దు.చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండ వద్దు విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు.ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు , వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.గోదావరి నది పరివాహ గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.



# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

-వారి కుటుంబ సభ్యులకు 40వేల రూపాయలు ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల: మంచాల గ్రామానికి చెందిన పసుల వెంకటేష్ ముదిరాజ్ హెడ్ కానిస్టేబుల్ పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు ఛాంపియన్స్ క్రికెట్ టీం సభ్యులు ఒక్కొక్కరు చర్చించుకుని తోచిన ఆర్థిక సహాయం అందించారు. ఇలా సమకూరిన రూ.40 వేల రూపాయలు వెంకటేష్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. స్నేహితుని కుటుంబానికి అండగా నిలవడంతో పలువురు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల మహేందర్, తోట దామోదర్, బాబ్జి, రాజు, నరసింహారెడ్డి చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణ పనులు చేపట్టాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణ పనులను వెంటనే తిరిగి ప్రారంభించాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రజలు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణ పనులు అర్ధాంతరంలో గత ప్రభుత్వం నిర్మాణ పనులను ఆపివేయడం జరిగింది. తిరిగి కార్యాలయం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా బిజెపి మున్సిపల్ నాయకులు బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో కమిషనర్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాల మహేందర్ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అప్పుడు కొద్దిగా నిర్మాణ పనులు చేపట్టి అర్ధాంతరంగా ఆపివేయడం జరిగింది. దాదాపు 3 సంవత్సరాలు గడుస్తున్న తిరిగి నిర్మాణ చేపట్టడం లేదని దీంతో ఇక్కడ ప్రాంత అభివృద్ధి మొత్తం కుంటుపడిందని వెంటనే రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణ పనులు చేపట్టాలని తెలిపారు.

# పేదలకు ఇండ్లు ఇప్పిచ్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ జనగామ పట్టణంలో అన్ని వార్డులో మరియ నియుజవర్గం లో లబ్దిదారులకు ఇందిరమ్మఇండ్ల పట్టాలు ఇప్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి యూత్ నాయకులు ఎండి అన్వర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించిన ఆరోగ్య ప్రదాత ... జనగామ ప్రజలకు ఏ ఆపద అన్న అని పిలిచిన నేను ఉన్న అని వెన్ను తట్టే గొప్ప నాయకుడు మా పల్లా రాజేశ్వరెడ్డి ..తెలంగాణ లొనే మీలాంటి గొప్ప నాయకుడిని , ఎమ్మెల్యే ని చూడలేదు.. మీరు మా ఆ నియోజకవర్గనికి ఆ అల్లాహ్ పంపించిన గొప్ప నాయకుడు.. మీరు నూరేళ్లు చల్లగా ఉండాలి అని ..మీరు త్వరగా కొలుకోవలి అనిఆఅల్లానిప్రార్థిస్తున్నాను..ప్రజలకు మీ సేవలు ఎంతో అవసరం మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలి అని జనగామప్రజలుకోరుకుంటున్నారు , అని ..అల్లాహ్ ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లవేళలా మీకు మీ కుటుంబానికి ఉండాలని కోరుకుంటున్నామ అని , మరియు జనగామ నియోజకవర్గ%శీ% లో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకునేలా ప్రభుత్వం నుండి సొంత ఇల్లు కలని నెరవేర్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు ఎండి అన్వర్, ఎండి జహంగీర్, ఐయూబ్, రాజు, దిలీప్ లు కలిసారు.




# సామాజిక ఉద్యమాలను అణచివేస్తున్న బిజెపి విధానాలను ప్రతిఘటించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధిసూర్యాపేట: దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాజిక ఉద్యమాలను అణచివేస్తుందని, 11 ఏళ్ల పరిపాలనలో ఈనాడు పార్లమెంటులో దళితుల గురించి చర్చ చేయలేదని అలాంటి మనువాద బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అందరిని సంఘటితపరిచి ఉద్యమాలు ఉధృతం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బాంకెట్ హాల్లో జరుగుతున్న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు రెండో రోజు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళితులు మహిళలు మైనార్టీలపై దాడులు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు సంపద సృష్టిస్తున్న కార్మికులు పరిషత్తులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుంటే వాటిని అణిచివేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. దేశంలోని కార్మికులు పరిషత్తులు సంపాదన సృష్టిస్తే ఆ సంపదను మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని తెలిపారు. నందిపాటి మనోహర్, సురేష్ కుమార్ ,ప్రకాష్ కారత్, బోట్ల శేఖర్ ,మంద సంపత్,ఏపీపీఎస్ జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు జిల్లా ఆఫీస్ బేరర్స్ టేకుల సుధాకర్, దేవరకొండ యాదగిరి, దుర్గారావు పిండిగ నాగమణి ఇరుగు రమణ,వెంకటరమణ, నందిపాటి సైదులు, ప్రజా సంఘాల నాయకులు పోలిశెట్టి యాదగిరిరావు వేల్పుల వెంకన్న జే నరసింహారావు వీరబోయిన రవి వల్లపుదా సాయికుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారిణిలను అభినందించిన కలెక్టర్...

నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ లో సత్తాచాటినజనగామవిద్యార్థినిలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి జనగామతమిళనాడులో ఈనెల 17 నుండి 20 వరకు జరిగిన సౌత్ జోన్ నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలో తెలంగాణ జట్టు టైటిల్స్ సొంతం చేసుకొని సత్తా చాటారు.అందులో ఐదుగురు క్రీడాకారిణిలు.. జోషిత సునయన, అర్చన, వైష్ణవి,శ్రుత కీర్తి, అక్షయ మన జనగామ జిల్లాకు చెందిన వారు కావడం అభినందనీయమని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి. వెంకట్ రెడ్డి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మరియు కోచ్ రవికుమార్ పాల్గొన్నారు

# మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నాగరాజు



మన సాక్షి గొంతుక ప్రతినిధ/మోటకొండూరుయాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండలం లోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు .ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.